www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 153 | హైదరాబాద్ | శుక్రవారం | 26-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి



**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్‌శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు.

''భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది.

కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి'' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఈసారీ విపత్తే..!

- పత్తి రైతుకు కనీస మద్దతు ధర దక్కకుండా జిన్నింగ్ మిల్లుల కుట్ర
- 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా విక్రయాలకు అడ్డంకులు
- పాత విధానంలోనే సేకరించేలా సీసీఐపై ఒత్తిడి!
- అందుకే కొనుగోళ్ల టెండర్లపై మిల్లుల అనాసక్తి
- నేడు టెండర్ల దాఖలుకు ఆఖరు రోజు




**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

పత్తికి కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర రైతుకు దక్కకుండా చేసేందుకు జిన్నింగ్ మిల్లుల యజమానులు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా రైతులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించేలా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తీసుకొచ్చిన సంస్కరణలను వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'కపాస్ కిసాన్'యాప్‌ను వెనక్కు తీసుకొనేలా ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఈ వానాకాలం సీజన్‌లో పత్తి విక్రయాలకు సంబంధించి జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొనేందుకు ఆసక్తి చూపడం లేదు. గురువారంతో సీసీఐ పిలిచిన పత్తి టెండర్లకు చివరి తేదీ కాగా, బుధవారం వరకు ఏ మిల్లూ టెండర్లలో పాల్గొనక పోవడం గమనార్హం. గురువారం జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొంటేనే అక్టోబర్ నుంచి మద్దతు ధరతో పత్తి కొనుగోళ్లకు

..మిగతా 2లో

## డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త రూల్స్... ఎప్పట్నించి అంటే!

- డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త మార్గదర్శకాల ముసాయిదా విడుదల
- 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు
- కొనసాగనున్న ఎస్ఎంఎస్ ఓటీపీ విధానం
- భద్రత కోసం కొత్త టెక్నాలజీలను ప్రోత్సహించాలని సూచన
- అన్ని లావాదేవీలకు రెండు దశల అథెంటికేషన్ తప్పనిసరి




**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

ఈ కొత్త మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా చెల్లింపుల వ్యవస్థలో నూతన భద్రతా పద్ధతులను ప్రోత్సహించడమేనని ఆర్బీఐ తెలిపింది. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న రెండు దశల అథెంటికేషన్ విధానం యథాతథంగా కొనసాగుతుందని, అయితే ఎస్ఎంఎస్ ఓటీపీతో పాటు ఇతర ఆధునిక టెక్నాలజీలను కూడా వినియోగించుకునే స్వేచ్ఛను బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు కల్పించినట్లు వివరించింది.

ఆర్బీఐ నిబంధనల ప్రకారం, ఇకపై ప్రతి డిజిటల్ లావాదేవీకి తప్పనిసరిగా రెండు వేర్వేరు

..మిగతా 2లో

# నేడో, రేపో రిజర్వేషన్ల జీవో?

- వెంటనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువరించనున్న ఎస్ఈసీ
- ఆ మరుసటి రోజే నోటిఫికేషన్
- ఖరారైన రిజర్వేషన్లపై జీవో జారీకి కసరత్తు
- ఎన్నికలకు నవంబర్ వరకు గడువు కోరనున్న సర్కార్!




**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవో.. గురు లేదా శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ముందుగా విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేస్తుందని సమాచారం. ఈ జీవో వచ్చాకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీవో ఇవ్వాల్సి

..మిగతా 3లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది.. కేసీఆర్ వైపు చూస్తున్నారు

- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు
- అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**


తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి

..మిగతా 2లో

## నేటి నుంచి మద్యం దుకాణాలకు దరఖాస్తులు

- రెండేళ్ల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల
- ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు దుకాణాలు పొందడానికి అనర్హులు
- అక్టోబర్ 23న కొత్త దుకాణాలకు సంబంధించిన డ్రా




2

## కేటీఆర్ అరెస్టు ఖాయం

- ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ అరెస్టు ఖాయమన్న పీసీసీ చీఫ్
- ఫోన్ ట్యాపింగ్ చేసి బీఆర్ఎస్ నేతలు గెలిచారని ఆరోపణ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపుపై పూర్తి ధీమా



**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈకార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టు కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన, పలు కీలక

..మిగతా 2లో

## మిషన్ భగీరథలో బతుకులు భారం..

### ఉద్యోగులకు 8 నెలలుగా అందని వేతనాలు

- ఖమ్మం జిల్లాలో ఉద్యోగి ఆత్మహత్య
- గ్రీన్‌చానల్ ద్వారా వేతనాల పంపిణీ ఇక హుళక్కేనా?
- మంత్రి సీతక్క హామీ అమలుకాదా?
- ధర్నాలు చేసినా ఉద్యోగులను పట్టించుకోని రేవంత్ ప్రభుత్వం



2

## అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షా లకు యాక్షన్ ప్లాన్
- రెండు రోజుల పాటు అలర్ట్
- సీఎం రేవంత్ రెడ్డి



2

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా?

- అరెస్టులు చేసిన అంగన్ వాడీలను విడుదల చేయాలి
- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- మాజీ మంత్రి హరీష్ రావు



3

## మంత్రి కొండాతో హైడ్రా కమిషనర్ భేటి

- వెంటనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువరించనున్న ఎస్ఈసీ
- ఆ మరుసటి రోజే నోటిఫికేషన్
- ఖరారైన రిజర్వేషన్లపై జీవో జారీకి కసరత్తు
- ఎన్నికలకు నవంబర్ వరకు గడువు కోరనున్న సర్కార్!



2

# మిషన్ భగీరథలో బతుకులు భారం..
## ఉద్యోగులకు 8 నెలలుగా అందని వేతనాలు



- పలు జిల్లాల్లో ఉద్యోగులకు 8 నెలలుగా అందని వేతనాలు
- ఖమ్మం జిల్లాలో ఉద్యోగి ఆత్మహత్య
- గ్రీన్‌చానల్ ద్వారా వేతనాల పంపిణీ ఇక హుళక్కేనా?
- మంత్రి సీతక్క హామీ అమలుకాదా?
- ధర్నాలు చేసినా ఉద్యోగులను పట్టించుకోని రేవంత్ ప్రభుత్వం

**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

'ఎవరికి పుట్టినవు బిడ్డా.. ఎక్కెక్కి ఏడుస్తున్న వ్' అన్నట్టుగా ఉన్నది 'మిషన్ భగీరథ' ఉద్యోగుల దుస్థితి. 68 నెలలుగా వేతనాలు రాక వారు నానా అవస్థలు పడుతున్నా ఎవ రూ పట్టించుకోవడం లేదు. వేతనాలు ఇవ్వాలని ఆ అభాగ్యులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటే.. తమకు సంబంధం లేదని, కాంట్రాక్టు ఏజెన్సీని అడగాలని అధికారులు చెప్తున్నారు. ఏజెన్సీని అడిగితే.. ప్రభుత్వం ఇవ్వడం లేదని, తాము ఏడికెళ్లి తేవాలని దబాయిస్తున్నారు. సహనం నశించిన కొందరు చిరుద్యోగులు వేతనాల కోసం ధర్నా చేస్తే.. రేపిస్తా, మాపిస్తామని కాలం గడుపుతున్నారే తప్ప ఇవ్వడం లేదు. దీంతో దసరా దగ్గర పడుతుండటంతో పైసలు చేతిలో లేక అనేక మంది ఉద్యోగులు మానసిక ఒత్తిడి అనుభవిస్తున్నారు. కొందరు ఆ ఒత్తిడి తాళలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఖమ్మం జిల్లా లో 'మిషన్ భగీరథ' లైన్ ఆపరేటర్ చందనబోయిన గాంధీ (35) మంగళవారం ఆత్మహ త్య చేసుకోవడం వారి నిస్సహాయస్థితి నిదర్శనం.

**మంత్రి సీతక్క హామీ బుట్టదాఖలు**

'మిషన్ భగీరథ'కు సంబంధించిన వివిధ విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మందికిపైగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో 68 నెలలుగా జీతాలు అందడం లేదు. కొన్ని జిల్లాల్లో మార్చి నుంచి, మరికొన్ని జిల్లాల్లో మే నుంచి వేతనాలు రావడం లేదు. జీతాల చెల్లింపులో జాప్యం కారణంగా ఆ చిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదురొంటున్నారు. పంచాయతీరాజ్ విభాగంలో పనిచేస్తున్న చిరుద్యోగుల కు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. కానీ, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను ఆర్థికశాఖ పట్టించుకోవడం లేదని తెలిసింది.

**కొద్దిపాటి వేతనమూ రావడం లేదు**

సాధారణంగా 'మిషన్ భగీరథ' ఉద్యోగులకు ప్రతి నెలా రూ.18,000 జీతం రావాలి. కానీ, అందులో కాంట్రాక్టర్లు నానా రకాల కోతలు విధించి రూ.1012 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని 'మిషన్ భగీరథ' వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కా ర్యదర్శి వీ రాములు తెలిపారు. ప్రస్తుతం ఆ కొద్దిపాటి వేతనాలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను సంప్రదిస్తే.. 'మిషన్ భగీరథ' ఉద్యోగుల జీతాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ బాధ్య త కాంట్రాక్టర్లదేనని చెప్తున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదని ఆరోపిస్తున్నారని వాపోయారు.

**ధర్నాలు చేసినా పట్టించుకోవడం లేదు**

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రస్తుతం సామాన్యులు రెండు పూటలా సరైన తిండి తినడమే కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో 56 నెలలగా వేతనాలు రాకపోతే తమలాంటి వారు ఎలా బతకాలని 'మిషన్ భగీరథ' ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. పెండింగ్ బిల్లుల కోసం కాంట్రాక్టర్లు.. వేతనాల కోసం ఉద్యోగులు ధర్నాలు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, దీంతో ఆర్థిక, మానసిక ఒత్తిళ్లను తట్టుకోలేక కొందరు చిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఏప్రిల్ నుంచి వేతనాలు రావడం లేదు

తాగునీటి నాణ్యతను పరీక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 76 కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 352 మంది ల్యాబ్ అసిస్టెంట్లు, ల్యాబ్ అటెండెంట్లు, కెమిస్టులు, మైక్రోబయాలజిస్టులు పనిచేస్తున్నారు. వారికి ఏప్రిల్ నుంచి వేతనాలు రావడం లేదు. ప్రతి నెలా ఇవ్వాల్సిన రూ.22 వేల వేతనంలో నానా రకాల కోతలు పెట్టి రూ.1718 వేలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా ఎన్నడూ సక్రమంగా ఇచ్చింది లేదు. ప్రభుత్వ పెద్దలకు ప్రధాన ఆహారం కాంట్రాక్టు ఏజెన్సీలే. వాటి నుంచి 4 నుంచి 10% మేరకు కమీషన్ దండుకుంటున్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. దీంతో పండుగపూట చేతిలో పైసలు లేక మానసిక క్షోభతో చిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు దాపురించాయి.

**-పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్**

# కేటీఆర్ అరెస్టు ఖాయం

మొదటిపేజీ తరువాయి




రాజకీయ అంశాలపై స్పందించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో గెలిచారు" అని ఆయన ఆరోపించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

పార్టీ అంతర్గత విషయాలపైనా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం ప్రస్తుతం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఈ విషయంపై అధిష్ఠానమే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. డీసీసీల ఏర్పాటుపై చర్చించేందుకు గురువారం మధ్యాహ్నం రాహుల్ గాంధీతో సమావేశం జరగనుందని వెల్లడించారు. ఈ భేటీకి ఏఐసీసీ కొత్తగా నియమించిన 22 మంది పరిశీలకులు కూడా హాజరవుతారని చెప్పారు. ఈ పరిశీలకుల బృందం అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది..

మొదటిపేజీ తరువాయి



అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.

ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఈసారీ విపత్తే..!

మొదటిపేజీ తరువాయి

అవకాశం ఉంటుంది.

**పెరిగిన పత్తి సాగు**

రాష్ట్రంలో ఈసారి 46 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. 30 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పత్తి మార్కెట్‌కు వస్తుందని భావిస్తున్నారు. పత్తికి మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ఈసారి రూ.590 పెంచింది. దీంతో నాణ్యమైన పత్తి (లాంగ్ స్టేబుల్) మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110లకు చేరింది. రెండో శ్రేణి పత్తి (మీడియం స్టేబుల్) మద్దతు ధర రూ.7,710గా ఉంది. కానీ, సీసీఐ ద్వారా మద్దతు ధరతో జరిగే పత్తి కొనుగోళ్లకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే మార్కెటింగ్ శాఖ ఈసారి బహిరంగ మార్కెట్‌లో పత్తి ధర గణనీయంగా తగ్గుతుందని అంచనా వేసింది.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం బహిరంగ మార్కెట్‌లో క్వింటాలుకు సగటు ధరను 4,255గా నిర్ణయించారు. ఇక్కడ గరిష్ట ధర క్వింటాలుకు రూ.7,251 కాగా, కనిష్ట ధర రూ.3,711. ఈ నేపథ్యంలో రైతులు సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరకు విక్రయిస్తే తప్ప ప్రయోజనం ఉండదు. ఇక్కడే జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు చక్రం తిప్పుతున్నాయి. దళారుల ద్వారా రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, సీసీఐ ఇచ్చే మద్దతు ధరను దక్కించుకునే విధానానికి కొత్త నిబంధనలు అడ్డు తగులుతుండడంతో వాటిని ఎత్తి వేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి.

**టెండర్లకు దూరంగా జిన్నింగ్ మిల్లులు**

రాష్ట్రంలో 354 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వీటిలో 341 మిల్లులు సీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేసేందుకు అర్హత సాధించాయి. సీసీఐ ద్వారా రైతుల నుంచి పత్తిని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి జిన్నింగ్ చేసేందుకు ఈ మిల్లులు టెండర్లలో పాల్గొనాల్సి ఉంటుంది. గత సంవత్సరం 310 మిల్లులు టెండర్లలో పాల్గొన్నాయి. కానీ, ఈసారి టెండర్లలో పాల్గొనేందుకు మిల్లర్లు ఆసక్తి చూపటంలేదు.

అందుకు సీసీఐ నిబంధనలే కారణమని అంటున్నారు. రైతులు వారం ముందే 'కపాస్ కిసాన్'లో స్లాట్ బుక్ చేసుకోవడం, జిల్లాలో పత్తి సాగు, క్రాప్ బుకింగ్ ఆధారంగా ఒక రైతు ఎన్ని క్వింటాళ్ల పత్తిని విక్రయించాలో ముందే నిర్ణయించడం, 8 నుంచి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేయటం, ఏ జిల్లాలో పండిన పత్తిని ఆ జిల్లాలోనే విక్రయించడం వంటి నిబంధనలతో జిన్నింగ్ మిల్లులు ఈసారి పత్తి సేకరణ పట్ల ఆసక్తి చూపటంలేదు.

**తక్కువకు కొని.. ఎక్కువకు అమ్మి..**

గత సంవత్సరం రాష్ట్రంలో పత్తి విక్రయాల్లో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. సీసీఐ, మార్కెటింగ్ శాఖతో జిన్నింగ్ మిల్లుల యజమానులు, దళారులు కుమ్మక్కై రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది.

ఇందుకోసం రైతుల పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను వినియోగించుకున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈసారి కపస్ కిసాన్ యాప్ ద్వారానే పత్తి కొనుగోళ్లు జరపాలని సీసీఐ నిర్ణయించింది. అయితే, ఈసారి యాప్ ద్వారా కొనుగోళ్లను నిలిపివేయాలని సీసీఐని జిన్నింగ్ మిల్లర్లు కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తెచ్చి సీసీఐకి లేఖ ఇప్పించాయి.

**తక్కువకు కొని.. ఎక్కువకు అమ్మి..**

గత సంవత్సరం రాష్ట్రంలో పత్తి విక్రయాల్లో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. సీసీఐ, మార్కెటింగ్ శాఖతో జిన్నింగ్ మిల్లుల యజమానులు, దళారులు కుమ్మక్కై రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది. ఇందుకోసం రైతుల పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను వినియోగించుకున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈసారి కపాస్ కిసాన్ యాప్ ద్వారానే పత్తి కొనుగోళ్లు జరపాలని సీసీఐ నిర్ణయించింది. అయితే, ఈసారి యాప్ ద్వారా కొనుగోళ్లను నిలిపివేయాలని సీసీఐని జిన్నింగ్ మిల్లర్లు కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తెచ్చి సీసీఐకి లేఖ ఇప్పించాయి.



### రైతులకు నష్టం కలగనీయం



**పత్తి కొనుగోళ్ల విషయంలో గతంలో జరిగిన అవకతవకలు ఈసారి లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించాం. దళారులు, వ్యాపారుల జోక్యం లేకుండా నేరుగా రైతులే పత్తిని మద్దతు ధరకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించాం. మద్దతు ధరకే పత్తిని అమ్ముకోవాలని రైతులను కోరుతున్నాం. దళారుల మాటలు నమ్మి, తక్కువ ధరకు పత్తిని విక్రయించుకోవద్దు.**

**– తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి**

## డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త రూల్స్...
# ఎప్పట్నించి అంటే!

మొదటిపేజీ తరువాయి

అథెంటికేషన్ పద్ధతులు ఉండాలి. వాటిలో కనీసం ఒకటి, ఆ లావాదేవీకి మాత్రమే ప్రత్యేకంగా డైనమిక్‌గా క్రియేట్ కావాలి. ఒకవేళ ఒక భద్రతా ఫ్యాక్టర్ హ్యాకర్ల చేతికి చిక్కినా, రెండోది సురక్షితంగా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని ఆర్బీఐ స్పష్టం చేసింది.

అంతేకాకుండా, విదేశాల్లో కార్డును భౌతికంగా ఉపయోగించకుండా చేసే నాన్‌రికరింగ్ లావాదేవీల విషయంలో, అవతలి వైపు నుంచి అభ్యర్థన వస్తే తప్పనిసరిగా అదనపు అథెంటికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కార్డు జారీ సంస్థలను ఆదేశించింది. మోసాల తీవ్రతను బట్టి, కనీస రెండు దశల అథెంటికేషన్‌కు మించి అదనపు భద్రతా తనిఖీలను కూడా చేపట్టే వెసులుబాటును ఈ మార్గదర్శకాలు కల్పిస్తున్నాయి. టోకెనైజేషన్, అథెంటికేషన్ సేవలు అన్ని రకాల అప్లికేషన్లకు అందుబాటులో ఉండేలా చూడాలని కూడా ఆర్బీఐ సూచించింది.






# మంత్రి కొండాతో హైడ్రా కమిషనర్ భేటి

- ఎండోమెంట్ భూముల పరిరక్షణపై చర్చ
- భూముల పరిరక్షణకు డీజీపీఎస్ సర్వే చేపడుతున్నాం
- హైడ్రా సేవలు భేష్ అని మంత్రి కితాబు
- ఎండోమెంటు భూముల రక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి
- సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్

**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణపై రంగనాథ్‌ను మంత్రి అభినందించారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నామని, అందుకోసం ప్రభుత్వ పరంగా, శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. హైడ్రా చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ సమగ్రంగా మంత్రికి వివరించారు. పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. వరంగల్ నాలాల ఆక్రమణలపై కూడా చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని మంత్రి కోరగా, అందుకు రంగనాథ్ సుముఖత వ్యక్తం చేశారు. ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి పేర్కొన్నారు. సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. కాగా, బతుకమ్మ కుంటలో జరిగే బతుకమ్మ వేడుకలకు రావాలని మంత్రిని ఆహ్వానించారు.



# నేటి నుంచి మద్యం దుకాణాలకు దరఖాస్తులు

- రెండేళ్ల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల
- ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు దుకాణాలు పొందడానికి అనర్హులు

**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

అక్టోబర్ 23న కొత్త దుకాణాలకు సంబంధించిన డ్రా తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు రేపటి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో మద్యం దుకాణాల కేటాయింపు మరియు షెడ్యూల్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ఎక్సైజ్ శాఖ జారీ చేసింది. రెండేళ్ల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది.

టెండర్లలో మద్యం దుకాణం దక్కించుకున్న వారికి ఎక్సైజ్ శాఖ రెండేళ్ల కాలానికి కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయి. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుమును రూ. 3 లక్షలుగా నిర్ణయించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులు.

ఎస్సీ, ఎస్టీ, మరియు గీత కార్మికులకు కేటాయించే దుకాణాలను జిల్లా కలెక్టర్లు ఈ నెల 25న డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు కొత్త దుకాణాల లైసెన్స్‌ల జారీకి దరఖాస్తులను స్వీకరిస్తారు.

అక్టోబర్ 23న కొత్త దుకాణాల కేటాయింపునకు సంబంధించి డ్రా ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ డ్రాలో దుకాణాల లైసెన్స్ పొందినవారు మొదటి దఫా చెల్లింపును అక్టోబర్ 23 నుంచి 24 మధ్య చెల్లించవలసి ఉంటుంది. లైసెన్స్ ఫీజును మొత్తం ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు. గతంలో మద్యం దుకాణాల దరఖాస్తు రుసుము రూ. 2 లక్షలుగా ఉండగా, ఈసారి దానిని రూ. 3 లక్షలకు పెంచారు.

# అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షా లకు యాక్షన్ ప్లాన్
- రెండు రోజుల పాటు అలర్ట్
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**



రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ నివేదికపై అన్ని శాఖలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని నిరంతరం జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్ గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలను తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపైకి వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ట్రాఫిక్ ను నిలిపివేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షం కురిసే సమయంలో అవసరమైతేనే జనం రోడ్లపైకి రావాలని సూచించారు. హైదరాబాద్ లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# దుబ్బాక లో వేడేక్కిన రాజకీయం..!!

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 25 ప్రతినిధి**

దుబ్బాక నియోజకవర్గం లో రాజకీయం వెడెక్కుతోంది..రాజకీయా ప్రధాన పార్టీ లో గ్రామాలల్లో చర్చ మొదలు ఐయ్యింది. అధికారపార్టీ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చుట్టే రాజకీయం తిరుగుతోంది. పదవుల కోసం ఆశవహులు అయన చుట్టు తిరుగుతున్నారు. స్థానిక ఎన్నికలు సమీపనిస్తునంతో రాజకీయంజోరు లో కొనసాగుతుంది. అధికార పార్టీలో చేరేందుకు ఆయా బడా లీడర్లు పోటీపడుతున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో సత్తా చూపేందుకు కసరత్తు మొదలుపెట్టారు. నియోజకవర్గంలో అన్ని స్థానాలు గెలిచేందుకు శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇటు భారత రాష్ట్ర సామితి శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే అభ్యర్థుల గురించి ప్రతి మండలం లో ఒక సర్వే చేయించార అని స్థానిక భారత రాష్ట్ర సామితి నాయకులు చెప్పారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి BRS పార్టీ జిల్లా అధ్యక్షులు కూడా సిద్దిపేట జిల్లా పరిషత్తోపాటు ఎంపీపీలో జడ్పిటిసిలు సర్పంచులు గెలిచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను టిఆర్ఎస్ పార్టీ అనుకూలంగా మార్చుకునేందుకు టిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సైతం బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలకు నాయకులకు పలు సూచనలు సైతం చేస్తున్నారు. నియోజకవర్గం లో జోరుగా చర్చ మొదలు అయ్యింది మరి దుబ్బాక నియోజకవర్గప్రజలు ఎవరికి పట్టం కడుతారో వేచి చూడాలి ఇది దుబ్బాక నియోజకవర్గం ప్రధాన పార్టీ లల్లో ఒక చర్చ... ఏదేమైనా స్థానిక ఎన్నికల పోరులో డబ్బు మద్యం విచ్చలవిడిగా పంపిణీ సాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. డబ్బులు మద్యం లేకుండా ఓట్లు పడతాయో లేవో ఎదురుచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది..




## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

- **గజ్వేల్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి**
- **పి ఏ సి యస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య**

సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :తిగుల్ గ్రామానికి చెందిన కుడుదుల లింగం ప్రయివేటు హాస్పిటల్స్ లో చికిత్స పొందారు వారి ఆర్థిక పరిస్థితుల దృశ్య వారికి మెడికల్ ఖర్చుల నిమ్మిత్తం మాజీ సీఎం కేసీఆర్ ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి బిఆర్ఎస్ పార్టి గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి చొరవతో మంజూరు రూ .1,05,000/సీఎంర్ఫ్ చెక్కును కుడుదుల లింగం కి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల అశోక్ సి హెచ్ లచ్చి రెడ్డి శ్రీనివాస్ రాములు తదితరులు పాల్గొన్నారు.





## పల్లా చేతుల మీదుగా బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల, సెప్టెంబర్ 25 (సిద్దిపేట పవర్)**
చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ బతుకమ్మ వాల్ పోస్టర్ ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జింకల పర్వతాలు విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఎన్నో పోరాటాలు చేశాడు అని, ఈరోజు ఆయన వాల్ పోస్టర్ ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉంది అని తెలిపారు, ఈ సందర్భంగా పర్వతాలు, ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో ఒగ్గు శ్రీశైలం, తాంఢ్ర ఆంజనేయులు ఎర్రోళ్ల యాదగిరి, తాంఢ్ర సాగర్,బంగారి గల్ల కిరణ్ కుమార్,కొలిపాక శ్రీనివాస్,రవి,నరేష్, హరి ,శీను, వినోద్,మహిపాల్, గోనెపల్లి మహేష్ లు పాల్గొన్నారు..

## యువశక్తి ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 ( సిద్దిపేట పవర్ ):**

యువశక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలు ఈసారి కూడా వైభవంగా జరుగుతున్నాయి. యూనియన్ అధ్యక్షులు, బీజేపీ మీడియా కోఆర్డినేటర్ ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి తడిసిన రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నేత వై. సురేష్, 6TV ఎడిటర్ వై. బలరాం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యూనియన్ సభ్యులు సి. రామ్మోహన్, టి. శ్రీనివాస్, కే. శ్రీనివాస్, కె. విజయ్‌కుమార్, హెచ్. సాయి బాబా, మొగులయ్య, భాస్కర్, నవీన్, శంకర్, బబ్లు, పి. జయప్రకాశ్, చింటూ, విష్ణు, ప్రీతం, ఏ. సత్యనారాయణ, కే. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

**సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 25**

సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు.
జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 9 ఎస్సీ సామాజిక వర్గానికి మరియు 16 గౌడ కులాలకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఏకరూప దుస్తులతో బతకమ్మ సంబరాలు ఆడుతున్న మహిళలు

- **ఏకరూప దుస్తులతో బతకమ్మ సంబరాలు ఆడుతున్న మహిళలు**

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 25** మిరిదొడ్డి మండల పరిధిలోని గ్రామాల్లో ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో అల్లరిస్తూ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఏకరూప దుస్తులు ధరించి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరా నంటాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ సుమారుగా గంటల తరబడి బతుకమ్మ లాడుతూ వారి సంతోషాన్ని వెలబడుచుకున్నారు. అత్తారింటి నుండి తల్లి ఇంటికి వచ్చిన ఆడపడుచులు కోడలు ఒకే రకంగా దుస్తులు ధరించి ఈ యొక్క బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఇలా ఏకరూప దుస్తులతో బతుకమ్మల రావడంతో మహిళలు ఎంతో సంతోషంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



## గాంధీ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు..

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో గురువారం మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ మెయిన్ బిల్డింగ్ ఎదురుగా అందమైన బతుకమ్మ లను రంగు ,రంగు పూలతో పేర్చి ఉత్సాహంగా ఆడి, పాడారు. సూపరింటెండెంట్ డా.వాణి, ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్, డిప్యూటీ డా.సునీల్, ఆర్ఎంవో వన్ డా.శేషాద్రి, నర్సింగ్ సూపరింటెండెంట్ లు పద్మా, విద్యావతి, టీఎన్జీవో నాయకులు సరళ, భావన, విజయలక్ష్మి, మానస, ప్రభాకర్, గోపాల్, శ్రావన్ కుమార్,సత్యనారాయణ,బ్రహ్మం,సురేశ్,గంగా,సూర్యం,ఆకాశ్, నర్సింగ్ సిబ్బంది పూజల్లో పాల్గొన్నారు.



## గాంధీలో ఫార్మాసిస్ట్ డే సెలబ్రేషన్స్..

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

ప్రపంచ ఫార్మాసిస్ట్ ల దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌గాంధీఆస్పత్రిలో గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్‌వాణి నేతృత్వంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఫార్మాసిస్ట్ లు అందిస్తున్న సేవలను అభినందించారు. తల్లిబిడ్డల సంరక్షణ కేంద్రం(ఎంసీహెచ్), పిడియాట్రిక్, ఆర్థోపెడిక్‌తదితర విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాంధీ చీఫ్‌ఫార్మసీ ఆఫీసర్‌వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఎంఓలు శేషాద్రి, రజనీ, కళ్యాణ్, నజీమ్, సుధార్‌సింగ్, ఫార్మాసిస్ట్ లు నర్సింహారెడ్డి, నవీన్, స్వప్న, భాగ్యరేఖ, అంబుజ తదితరులు పాల్గొన్నారు.




## పోతిరెడ్డిపల్లి లో ఉద్రిక్తత

- **శవంతో కత్తుల భాస్కర్ రెడ్డి ఇంట్లోకి చొచ్చుకవెళ్లిన గ్రామ ప్రజలు**

**చేర్యాల, సెప్టెంబర్ 25 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత జరిగింది..గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్ రెడ్డి అనే యువకుడు అదే గ్రామానికి చెందిన పోలోజు చంద్రం వ్యవసాయ భూమిని అప్పు కింద రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి చేయకపోవడంతో, మనస్థాపానికి గురై చంద్రం గుండెపోటుతో మరణించాడు.శవాన్ని కత్తుల భాస్కర్ రెడ్డి ఇంటి లోపల వేసి ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు బంధువులు.. పోలీసులు ఎంత నచ్చచెప్పలి అని చూసిన గ్రామ ప్రజలు వినకుండా భాస్కర్ రెడ్డి ఇంట్లో కి శవాన్ని తీసుకెళ్లి న్యాయం చేస్తేనే తీస్తాం అని చెప్పారు.. గ్రామ ప్రజల ఆవేశాన్ని ఎవరు కూడా అదుపు చేయలేకపోయారు..



## రచయిత వెంకట్ గౌడ్ పార్థివ దేహం గాంధీ మెడికల్ కాలేజీకి డొనెట్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

ప్రముఖ కవి,రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ (52) గురువారం ఉదయం కనుమూయగా, పార్థివ దేహాన్ని ఆయన బంధువులు,సన్నిహితులు సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీకి డొనెట్ చేశారు. వెంకట్ గౌడ్ గతంలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు ఆయన నేత్రాలు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు సేకరించారు. ఆయన పార్థివదేహానికి ఎంబామింగ్ చేసిన తర్వాత వైద్య విద్యార్థులు తమ వైద్య పరిశోధనలకు వినియోగిస్తారని కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.ఇందిర, అనాటమీ హెచ్ఓడీ ప్రొ.సుధారాణి, ప్రొ.సుధాకర్ బాబు లు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మెడికల్ జేఏసీ కన్వీనర్ వేణుగోపాల్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు వట్టికూటి రామారావుగౌడ్, మాధు సత్యంగౌడ్,గౌడ జేఏసీ చైర్మన్ అంబాల నారాయణగౌడ్,ముద్దగోని రాంమోహన్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘ వైస్ ప్రెసిడెంట్ తొడపనూరి సత్యగౌడ్,బూర వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.



## దుర్గామాత మండపాలను దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు.

**సిద్దిపేట పవర్:**

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్దిపేట టౌన్ 16వ వార్డు లోని పలు శ్రీ దుర్గామాత మండపాలను సందర్శించారు.ఈ ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. సమాజంలో ఐక్యత, సద్భావన పెరిగి ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి నిండాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్త. ఈ ఉత్సవం ప్రతి ఒక్కరి హృదయాలను కలిపే, సాంఘిక ఐక్యతను పెంపొందించే అని పేర్కొన్నారు.ఈ ఉత్సవాలు సామూహిక సంతృప్తి, భక్తి ఉత్సాహాన్ని పెంపొందిస్తూ, స్థానికుల్లో సాంప్రదాయ పరిరక్షణ పట్ల మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి సభ్యులు , బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ , బీజేపీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ కొత్తపల్లి రాధా వేణుగోపాల్ , Bjym రాష్ట్ర నాయకులు తాటికొండ శ్రీనివాస్ BJYM పట్టణ ఉపాధ్యక్షులు, 16 వ వార్డు సారధి సుతారి కార్తిక్ పాల్గొన్నారు.



## పీఐబీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా–2025

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 ( సిద్దిపేట పవర్ ):** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ-2025 కార్యక్రమాన్ని ప్రెస్ ఇన్ ఫర్మేషన్ బ్యూరో సికింద్రాబాద్ కవాడి గూడ లోని సీజీవో టవర్స్ లో నిర్వహించింది. 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్ పిలుపు మేరకు అధికారులు, సిబ్బంది స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేసి పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం నిరంతర కర్తవ్యమని, సమష్టి కృషితోనే పరిశుభ్రమైన భారత్ సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో పీఐబీ, సీబీసీ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.







**బతుకమ్మ పండుగ సందర్భంగా సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో చేపట్టినటువంటి బతుకమ్మ సంబరాలలో మహిళ ఉద్యోగులు,సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిన బల్దియా అధ్యక్షురాలు శ్రీమతి కడవేరుగు మంజుల రాజనర్సు. కార్యక్రమంలో బతుకమ్మ ఎత్తుకున్న కమిషనర్ అశ్రిత్ కుమార్.**

## ఎల్లాపూర్ లో పోషకహారంపై అవగాహన కార్యక్రమం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 25 ప్రతినిధి**

దుబ్బాక ప్రాజెక్ట్ రామక్క పేట సెక్టార్ ఎల్లాపూర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం షెడ్యూల్ లో భాగంగా ఈరోజు ఆరోగ్య కరమైన జీవనశైలిని ప్రతి ఒకరు అలవర్చుకోవాలని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని తల్లులకు కిషోరబాలికలకు అవగాహన కల్పించడం.ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప అంగన్వాడి టీచర్ సుజాత ఆశా,తల్లులు ,కిషోర బాలికలు పాల్గొన్నారు.





## నాచారంలో వాహనదారులకు ఊరట

**కాప్రా,సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్):**

నాచారం ప్రధాన రహదారిపై రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయి.రాఘవేంద్రనగర్ చౌదరి ఇనుము దుకాణం వద్ద మూయబడిన దారిమూలాన్ని తిరిగి ప్రారంభించే పనులు అధికారులు మొదలుపెట్టారు. రహదారి మధ్య గోడ కొంతభాగం తొలగించి విశాలమైన తిరుగుబాటును ఏర్పాటు చేయనున్నారు.స్థానికులు కార్పొరేటర్,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఐల్లమ్మ యొక్క జీవిత గాధ భావితరాలకు అందించవలసింది ప్రభుత్వం బాధ్యత

- **సిద్దిపేట జిల్లా రజక సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రాంగారి శ్రీధర్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :** వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా స్మరించుకునే సందర్భమని సిద్దిపేట జిల్లా రజక సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాంగారి శ్రీధర్ అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అతి సాధారణమైన తన జీవితం ఎంతో మందికి స్ఫూర్తి. తను నమ్మిన సిద్ధాంతం కొరకు ఎప్పుడు వెనుతిరిగిని వైనం భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా మారిన వైనం జననం సెప్టెంబరు 26, 1895 క్రిష్టాపురం గ్రామం, పాలకుర్తి, జనగామ జిల్లా, తెలంగాణ పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 194044 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.ఈ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ. మల్లంపల్లి మక్తేధారు కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. కొండల్ రావు తల్లి జయప్రదా దేవి ఐలమ్మకూ భూమి సాగు చేసుకునేందుకు అనుమతి ఇచింది. ఆ భూమిలో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పోలీస్ పటేల్ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పోలీస్ పటేల్ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పని చేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది.ఐలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్ముఖ్,పోలీస్ పటేల్ ను పిలిపించుకొని, ఐలమ్మ కౌలుకు తీసుకున్న ఉత్తమరాజు జయప్రదా దేవి భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, వండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు, పాలకుర్తి కమ్యునిష్టు నాయకత్వం ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు. 'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. ఐలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. చాలా భూమి పంపకం జరిగింది. కానీ ఐలమ్మ ఇన్ని ఉద్యమాలు చేసి జీవితంలో యాని చూసిన తను ఎన్నడూ తన ప్రవర్తనలో మార్పు రాలేదు తన చివరి దశలో అతి సాధారణమైన మరణాన్ని పొందారు. ఐలమ్మ జీవితం మనకు ఏ రకంగా స్ఫూర్తినిస్తుందంటే ఎన్ని ఉద్యమాలు చేసినా ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్న మన మూలాలు ఎప్పుడూ మర్చిపోవద్దు అనే ఒక సందేశం. మనమంతా . ఐలమ్మ తన చివరి దశల్లో అప్పటి ప్రభుత్వాలు నాయకులు ఎవ్వరు పట్టించుకోలేదు ఏనాడు తను ఏ ప్రభుత్వాన్ని సాయం కోరలేదు, ఏ నాయకుల్ని తనకు మేలు చేయమని కోరలేదు. అది ఐలమ్మ యొక్క జీవితం మనకు స్ఫూర్తి. తెలంగాణ వచ్చిన తర్వాత ఐలమ్మకు దక్కవలసిన గౌరవం దక్కినప్పటికీ ఇంకా ఐలమ్మ యొక్క జీవిత గాధను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని నేను గట్టిగా చెప్పదలుచుకున్న. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఐలమ్మ గురించి బావి తరాలకు స్ఫూర్తినిచె విదంగా ఒక భారీ విగ్రహం ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. ఉద్యమకారుల యొక్క స్ఫూర్తిని తెలియజేస్తుందని తెలిపారు.



## అనకాపల్లి పట్టణం లో స్వచ్ఛ భారత్ – క్లీన్ & గ్రీన్ ఉత్సవం

- **స్వచ్ఛ భారత్ లో యువత భాగస్వామ్యం అవ్వాలని కోరిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్**


**అనకాపల్లి,సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్ ):** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా అక్టోబర్ రెండు వరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం.రమేష్ పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవలో భాగంగా అనకాపల్లి శారద ఘాట్ వద్ద క్లీన్ & గ్రీన్ ఉత్సవం ఘనంగా జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పర్యవేక్షణలో జరుగుతున్న కార్యక్రమాల్లో గురువారం నాడు బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు శారదా ఘాట్ వద్ద శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు అక్టోబర్ రెండు వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ విజన్ ప్రకారం స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలి అని ముఖ్యంగా యువత ముందుండి గ్రామాలు, పట్టణాలు శుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలి అన్నారు.పరిశుభ్రత అంటే కేవలం కొంత మంది కలిసే ప్రోగ్రాం మాత్రమే కాదు,మన రోజువారీ అలవాట్లలో భాగం కావాలి అని సూచించారు. జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం నాయకులు ప్రధాన పట్టణలలో ప్రధాన కూడలిలో నేడు శుభ్రత కార్యక్రమాలు చేపట్టమని ఇలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.పట్టణం లో నిర్వహించిన కార్యక్రమల్లో భాగస్వామీలు అయ్యి ఘాట్ పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులుకు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వరావుగారు, వుడా రమేష్గారు,తంగేటి శివ,నాగేశ్వరావు,దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్ట్ కల్చర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఘనంగా ఉత్సవాలు బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం ఎస్.కె.ఎల్.టి.జి.హెచ్.యు.లో బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య, సంప్రదాయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మరికంటి భవాని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, విద్యార్థినులను ఉద్దేశించి శ్రీమతి భవాని రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, సంప్రదాయానికి, మహిళా సాధికారతకు ప్రతీక అని ఆమె అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో జరగబోయే చారిత్రాత్మక కార్యక్రమంలో పదివేల మంది మహిళలతో 51 అడుగుల ఎత్తైన బతుకమ్మను తయారు చేసి, గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నంలో ఎస్.కె.ఎల్.టి.జి.హెచ్.యు. ఉద్యోగులు, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి మాట్లాడుతూ, భక్తి, ప్రకృతి, సాంస్కృతిక స్ఫూర్తిని మేళవించి, బతుకమ్మ సంప్రదాయాన్ని, విలువలను సజీవంగా ఉంచడంలో ఉద్యోగులు, విద్యార్థుల క్రియాశీలక భాగస్వామ్యాన్ని అభినందించారు. చివరిగా, మహిళా ఉద్యోగులు, విద్యార్థులు, యూనివర్సిటీ అధికారులు ఉత్సాహంగా బతుకమ్మలను నిమజ్జనం చేసి, సాంస్కృతిక పాటలు పాడుతూ, సంప్రదాయ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, క్యాంపస్‌లో పండుగ వాతావరణాన్ని నింపింది.



## చినుకు పడితే చిత్తడి

- **రోడ్ అంతా గుంతలు**
- **మానవత్వాన్ని చాటుకున్న ఉద్దుట్ల రాఘవేందర్**
- **తన సొంత ఖర్చులతో మరమ్మతులు**

**మక్తల్,సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్ ):** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామనికి వెళ్లే దారి పూర్తిగా మూరెడు లోతు గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో ఉదుట్ల రాఘవేందర్ తన సొంత ఖర్చులతో గుంతల పడిన చోట్ల కంకర వేస్తూ మానవత్వం చాటుకున్నారు

ఎంతోమంది లీడర్లు ఉన్న రోడ్డు పొండి తిరుగుతూ చూసుకుంటూ వెళుతున్నారే గాని రోడ్డును పట్టించుకునే నాథుడు కూడా లేడు ఊరిలో మేము లీడర్లమని చెప్పుకుంటూ తిరుగుతుంటారు రాకపోకలు ఇబ్బందిగా ఉండటం వల్ల దీని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కూడా రోడ్డు మరమ్మతులు లేకుండా ప్రభుత్వానికి చాటి చెప్పాలని సాధారణమైన ఒక రైతు బిడ్డ తన సొంత ఖర్చులతో మూలముల గ్రామం రోడ్డు గుంతలకి కంకర పోయించి మానవత్వాన్ని చాటి చెప్పాడు ఉదుట్ల రాఘవేందర్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ

**కాప్రా,సెప్టెంబర్ 25(సిద్దిపేట పవర్ ):** ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో విద్యుత్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని డివిజన్ ఏఈ రామకృష్ణ తెలిపారు. గురువారం విద్యుత్ లైన్ మెన్ పూర్ణచందర్ రెడ్డి తో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు ఆలూరయ్య తదితరులు కాలనీవాసుల తరపున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు సింగిల్ ఫేస్ కనెక్షన్ల స్థానంలో త్రీ ఫేస్ కనెక్షన్లు ఇస్తామని, కాలనీలో నెలకొన్న మరిన్ని సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకుడు ఎస్ఎం సాహెబ్,కాంగ్రెస్ నాయకుల కృషికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్ కె.సలీం, జి.ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

